# ఎలాబోతారంలో స్వచ్ఛతపై సర్వే

19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 05 జులై 2025 పేజీలు : 8



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 4:** గ్రామాలన్నీ స్వచ్ఛంగా విలసిల్లాలనే సంకల్పంతో స్వచ్ఛ సర్వేక్షణ్-2025లో భాగంగా పారిశుద్ధ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు గ్రామ పంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వ సర్వే బృందం.. ఆధ్వర్యంలో 'అకా డమీ ఆఫ్ మేనేజ్ మెంట్ స్టడీస్' అనే సంస్థ నుంచి ఈరోజు కరీంనగర్ మండలం లోని ఎలాబోతారం లో ప్రతినిధులు పర్యవేక్షణకు వచ్చారు. చెత్త సేకరణ తీరు, పారిశుద్ధ్య సిబ్బంది చెత్త తరలింపు, ప్రభుత్వ సంస్థల పనితీరు తదితర అంశాలపై నేరుగా ప్రజలతో మాట్లాడి వివరాలు సేకరించారు. చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్డు లో ఎరువుల తయారీ, ప్లాస్టిక్ వినియోగం, ఇంకుడు గుంతల నిర్మాణం, శుద్ధ మైన తాగునీటి సరఫరా, పచ్చదనం, ప్రభుత్వ సంస్థలు,పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, బహిరంగ ప్రదేశాల్లో పారిశుధ్య పరిస్థితి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కార్యక్రమాల అమలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని మార్కులు కేటాయిస్తూ సర్వే నిర్వహించారు. గ్రామంలో 16 నివాస గృహాలను సందర్శించి వారి అభిప్రాయాలను క్రోడీకరించి పరిశీలించారు అంతకుముందు అకడమీక్ -2లో

# నేరాల నియంత్రణే లక్ష్యంగా పనిచెయ్యాలి






**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూలై (04):** నేరాల నియంత్రణే లక్ష్యంగా పోలీసు పనిచేయ్యలని, గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం వార్షిక తనిఖీ లో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎస్పి పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు. నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున అధికారులు,సిబ్బంది సన్నద్ధంగా ఉండి పకడ్బంది గా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని -2లో





## మహనీయుల జీవితం
# అందరికి ఆదర్శం



**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల జులై 4 :** మహనీయుల జీవితం మన అందరికి ఆదర్శమని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థికశాఖ మంత్రి 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కరెడ్డి, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, వైఎస్సార్ల హాయంలో ఆర్థిక శాఖతో పాటు పలు శాఖలకు మంత్రిగా పని చేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కొంతకాలం సేవలందించి, -2లో

# కోరుట్లకు కొత్త అమీన్ సాబ్

**-కోరుట్ల కొత్త ఎస్సైగా చిరంజీవి**
**-నేరాల కట్టడిలో దిట్ట**
**-శాంతిభద్రతల పరిరక్షణలో కీ రోల్ -నేరస్థులకు, అక్రమార్కులకు దబిడి దిబిడే**





**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై,04,:ు-** కోరుట్ల కొత్త ఎస్సైగా చిరంజీవి కొలువుదీరారు. బదిలీల్లో భాగంగా గత ఇరవై రోజుల కిందట కోరుట్ల ఎస్సైగా చిరంజీవిని ప్రకటించారు ఉన్నతాధికారులు. అయితే కొన్ని కారణాల వల్ల చిరంజీవి కోరుట్లకు రావడం ఆలస్యమైంది. ఎట్టకేలకు ఆయన శుక్రవారం నాడు బాధ్యతలు తీసుకున్నారు. బదిలీపై రావాల్సిన కొత్త ఎస్సై విధుల్లో చేరడానికి ఆలస్యం కావడంపై పలు ఊహాగానాలు వినిపించాయి. అయితే అవన్నీ ట్రాష్ అంటూ కొట్టిపారేసే విధంగా కోరుట్ల కొత్త అమీన్ సాబ్‌గా చిరంజీవి విధుల్లో చేరారు. శాంతిభద్రతల పరిరక్షణలో పట్టణవాసులు సహకరించాలని కోరారు. రానున్న పండుగల దృష్ట్యా అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. కోరుట్లలో ఛార్జ్ తీసుకున్న తర్వాత జగిత్యాలకు వెళ్లి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. 2014 బ్యాచ్‌కు చెందిన ఎస్సై చిరంజీవి తొలుత ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించారు. అనంతరం జగిత్యాల జిల్లాలోని బుగ్గారం పోలీస్ స్టేషన్‌లో పనిచేశారు. అక్కడినుంచి జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. తదనంతరం మల్యాల, మేడిపల్లి, మెట్‌పల్లి పోలీస్ స్టేషన్లలో ఎస్సైగా ఉన్నప్పుడు మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. నేరాల కట్టడికి శాయశక్తులా తనవంతు కృషి చేశారనే పేరుంది. మెట్‌పల్లి -2లో

# ఇళ్ల ప్రొసీడింగ్‌లు రద్దును తక్షణమే నిలిపివేయాలి

**-ఇందిరమ్మ లబ్దిదారులుకు వారికి వెంటనే లక్ష రూపాయల గ్రాంట్ ఇవ్వాలి**
**-రైతులకురైతు బంధు వెంటనే విడుదల చేయాలి.**
**-దళితులకూ, మైనారిటీలకూ సమానంగా ఇండ్లు మంజూరు చేయాలి**
**-హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు విలేఖరి వీణవంక జూలై 4:** ఇళ్ల ప్రొసీడింగ్‌లు రద్దును తక్షణమే నిలిపివేయాలి. ఇందిరమ్మ లబ్ధిదారులుకు వారికి వెంటనే లక్ష రూపాయల గ్రాంట్ ఇవ్వాలి.రైతులకురైతు బంధు వెంటనే విడుదల చేయాలి. దళితులకూ, మైనారిటీలకూ సమానంగా ఇండ్లు మంజూరు చేయాలి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శు క్రవారంవీణవంక లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ప్రొసిడింగ్ లు ఇచ్చి వాళ్ల గుడిసెలు తొలగించుకొని కొత్త ఇండ్లు కట్టుకున్న తరువాత ప్రొసిడింగ్లు కాన్సల్ చేసిన అధికారులు అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న అన్యాయాలపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. ఇంద్రమ్మ ఇళ్లపై అన్యాయం చేశారు.వీణవంక మండలంలోని వీణవంక గ్రామంలో దాదాపు 29 మంది పేదలు మూడు రూపాయల మిత్తి అప్పు చేసి ఇళ్లకు పిలర్స్ వేశారు. కాని, ఇప్పుడు వారికి ప్రభుత్వం ఇచ్చిన ప్రొసీడింగ్స్ ని రద్దు చేసారు వారికీ బెదిరింపులు జరుగుతున్నాయి. గత 20 సంవత్సరాల క్రితం వీళ్లకు సిమెంట్ బస్తాలు వచ్చాయని అధికారులు అబద్దాలు -2లో

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 4.** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థు లు సిమ్స్ ఒలంపియాడ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తెచ్చారు. ఈ సెమ్స్ ఒలంపియాడ్ ఫలితాలలో హిమ వర్షిణి ఆల్ ఇండియా లెవల్ నేషనల్ 2వ ర్యాంకుతో పాటు 5000/- రూ.లు, నిఖిల్ రాష్ట్ర స్థాయి 2వ ర్యాంకు తో పాటు 1250/-రూ.లు, సాయి వర్షిణి జోనల్ స్థాయి 1వ ర్యాంకు, అశ్వంత్ జోనల్ స్థాయి 3వ ర్యాంకు, సహస్ర జోనల్ స్థాయి 5వ ర్యాంకు, ప్రజ్ఞయ జోనల్ స్థాయి 5వ ర్యాంకులు సాధించగా వారిని హైదరాబాదులోని బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ నిర్వాహకులు అరకాల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ. తమ ఫౌండేషన్ ఉన్నత ప్రమాణాలతో కూడిన పరీక్షలను నిర్వహిస్తూ విద్యార్థులకు అన్ని రకాల పోటీ పరీక్షలను తట్టుకునేలా సిద్ధం చేస్తుందని అన్నారు. ఈ సంద ర్భంగా విజేతలైన విద్యార్థులను శాలువతో సత్కరించి మెమెంటులతో పాటు నగ దు బహుమతిని అందజేశారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాలలో కూడా ఘనంగా సన్మానించారు. ఈ విజయం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి 1995-96 బ్యాచ్ విద్యార్థుల అండ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 4.** లింగాపూర్ గ్రామానికి చెందిన ఇరికిల్ల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో, 1995-96 బ్యాచ్ ఏడవ తరగతి విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు. తమ బాల్య మిత్రుడి కుటుంబానికి అండగా నిలబడి,చేయి చేయి కలిపి ఎక్కడెక్కడో స్థిర పడ్డవారు సైతం ఆ గ్రామానికి వచ్చి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీనివాస్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఏ కష్టం వచ్చినా తమకు తెలియజేయాలని సూచించారు. స్నేహమంటే మిత్రుడు బతికున్నా లేకున్నా అతని జ్ఞాపకాలను నెమరువేసుకోవడమే కాదని, అతను లేనప్పుడు ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలబడటమే నిజమైన స్నేహమని ఆ చిన్ననాటి మిత్రులు నిరూపించారు.ఈ కార్యక్రమంలో నిమ్మరాజుల రవి, ఎనగందుల సంతోష్,కందుల శ్యామ్,పోరాండ్ల అంజి, కలవల మహేందర్, మోత్కూరి లోకేష్, రాజబాబు, పల్లికొండ రాజేష్,మార్త సుజాత, కల్వల మహేందర్,ముసిపట్ల శ్రీలత నాగమణి, ముదాం వెంకటేష్,దీపక్, కందుల శ్రీలత, రహమత్ ఉన్నిషా, పరంజ్యోతి, మామిడి సంతోష్, ఇరికిల్ల కుమార్, పల్లికొండ విజయలక్ష్మి,కర్ణాల నాగరాజు, బందారపు స్వరూప, ఒరగంటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎలాబోతారంలో స్వచ్ఛతపై సర్వే

ఆఫ్ మేనేజ్ మెంట్ సూపర్ వైజర్లు %+%. సురేష్, %ూ%. మధుకర్ రీసెర్చ్ ఇన్వెస్టిగేటర్స్ రాణి, రజిత, అనూష, శీరీష లు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిశారు. పారిశుద్ధ్య నిర్వహణ, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీధర్, డిపివో జగదీశ్వర్, ఎస్బిఎం జిల్లా కో ఆర్డినేటర్స్ రమేష్, వేణు, మండల పంచాయతి అధికారి జగన్ మోహన్ రెడ్డి, పంచాయతి కార్యదర్శి . కిరణ్ కుమార్, మహేందర్ రావు, వెంకటేశ్వర్, మహేందర్, రామ, కిషోర్, ఫారుక్, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్,ఉపాధ్యాయులు, జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలపై ఆటో డ్రైవర్ల తీవ్ర అసంతృప్తి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 4:** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆటో డ్రైవర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, రాష్ట్ర చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారని ఆరోపించారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు,నెలకు రూ. 12 వేల ఆర్థిక సహాయం, ఇళ్లు లేని వారికి ఇళ్ల నిర్మాణం వంటివి హామీ ఇచ్చి,18 నెలలు గడిచినా ఒక్కటి కూడా నెరవేర్చలేదని యూనియన్ నాయకులు మండిపడ్డారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించే మహాలక్ష్మి పథకం తమ ఆదాయాన్ని పూర్తిగా తగ్గించిందని,దీని వల్ల ఇప్పటివరకు వంద మందికి పైగా ఆత్మహత్య చేసుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే కేబినెట్ సమావేశంలో తమ సమస్యలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు, రూ. 12 వేల ఆర్థిక సహాయం వంటి తమ ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని యూనియన్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తమ బలాన్ని ప్రదర్శిస్తామని హెచ్చరించారు. స్థానిక ఎన్నికలకు ముందు మంచిర్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించి, తమను మోసం చేసిన వారికి వ్యతిరేకంగా రాజకీయ నిర్ణయం తీసుకుంటామని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేకుంట్ల సురేష్,జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల నాంపల్లి,చిలుముల కుమార్,తొగరి సుధాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుధాల సదానందం,జిల్లా కోశాధికారి లంకెల వెంకటేష్,బి పవర్ హౌస్ అడ్డ ప్రధాన కార్యదర్శి ఎస్.కె జబ్బార్,గడ్డపల్లి గ్రామ అధ్యక్షులు బండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల ప్రొసీడింగ్‌లు రద్దును తక్షణమే నిలిపివేయాలి

**మొదటి పేజీ తరువాయి....** చెబుతున్నారు అప్పుడు ఈ ప్రజలు ఎక్కడైనా సంతకాలు పెట్టారా? ఏమన్నా ప్రూఫ్ ఉందా !ప్రశ్నిస్తే కేసులా?20 ఏళ్ల క్రితం ఐదు సిమెంట్ బ్యాగులు ఇచ్చినందుకు ఇప్పటికీ వారి పేరు కింద ఇండ్లు రద్దు చేస్తారా? ఇది ఏ న్యాయం? ఇదే విషయాన్ని ప్రశ్నించిన ములుగు యువకుడిపై అక్రమంగా కేసులు పెట్టి, ఆత్మహత్యకు నెట్టేశారు. ఈ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయలు అడ్వాన్స్‌గా ఇచ్చే ప్రభుత్వం%ా% పేదవాళ్లు ఇల్లు కట్టుకునేందుకు అడిగిన లక్ష రూపాయలు ఇవ్వలేదంటే ఈ ప్రభుత్వానికి పేదలంటే బాధ్యత లేదనేఅర్థం అయింది.

రైతు బంధుపై మోసం

రైతే రాజుగా భావించిన కేసీఆర్ గారు రెక్కల ముక్కు వగలకుండా రైతుబంధు ఇచ్చారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్కొక్కరికి 15,000 రూపాయలు కూడా ఇవ్వలేదు. ఎన్నికల ముందు ప్రకటనలు, తరువాత వాయిదాలు%ా% ఇది ఏమి న్యాయం?దళితులకు ఇళ్లు ఇవ్వరా? దళిత బంధు పేరిట ఓ గొప్ప సంకల్పాన్ని పునాదిగా పెట్టిన టీఆర్ఎస్ ప్రభుత్వానికే దళితుల పట్ల గౌరవం ఉంది. కానీ ఇప్పుడు దళితులకు ఇళ్లు ఇవ్వడం లేదు. ఓటుకు ముందు ఇచ్చిన హామీలు వెనక్కి తీసుకుంటే ప్రజలు ప్రశ్నించక తప్పదు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల జాప్యం

ప్రతి ఊర్లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఆలస్యం తులం బంగారం ఏమైనదని ప్రజలు అడుగుతున్నారు.ములుగు లో ప్రశ్నించిన యువకులపై పెట్టిన అక్రమ కేసులు రుద్ది చనిపోయిన వారి కుటుంబానికి కోటి రూపాయలు ఇవ్వాలి ఇది మా హెచ్చరిక కాదు మా నిబద్ధతఅని అన్నారు. లబ్ధిదారులకు న్యాయం జరగకపోతే సహించే లేదని హెచ్చరించారు. లబ్ధిదారుతో కలిసి పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ లత, ముసిపట్ల తిరుపతిరెడ్డి సాధవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, తాళ్ల పెల్లి మహేష్ గౌడ్, వోరెం మధు,ఎండి యాసిన్, రాపర్తి అఖిల్ గౌడ్, నీల పున్నం చందర్ ,మధుసూదన్ రెడ్డి , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## కోరుట్లకు కొత్త అమీన్ సాబ్

**మొదటి పేజీ తరువాయి....**నుంచి నిజామాబాద్ జిల్లాలోని నందిపేట పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. ఇప్పుడు అక్కడినుంచి కోరుట్లకు ఎస్సైగా వచ్చారు. ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేసినా... తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు చిరంజీవి. అధికారుల ఆదేశాల మేరకు పనిచేస్తూ నేరాల నియంత్రణకు అడ్డుకట్ట వేశారనే ఇమేజ్ సొంతం చేసుకున్నారు. మెట్‌పల్లి ఎస్సైగా విధులు నిర్వర్తించినప్పుడు... నేరగాళ్లకు, అక్రమార్కులకు కంటిమీద కునుకు లేకుండా చేశారనే పేరుంది. ఇక కలెక్టర్ ఆదేశాల మేరకు... ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేశారనే టాక్ బహిరంగ విషయమే. ఆ క్రమంలో ఆయన కోరుట్లకు ఎస్సైగా వస్తున్నారనే విషయం తెలియగానే కొందరు అలర్ట్ అయ్యారనే ప్రచారం జరుగుతోంది. నేరాల నియంత్రణకు చిత్తశుద్ధితో పనిచేసే ఎస్సైగా గుర్తింపు దక్కడంతో ఆయనంటే భయపడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. 2023 ఆగస్టులో కోరుట్లలోని భీమునిదుబ్బ ప్రాంతానికి చెందిన బంక దీప్తిని సొంత చెల్లెలు హత్య చేసిన ఉదంతం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ హత్యకేసులో ఎస్సై చిరంజీవి చాకచక్యంగా వ్యవహరించి అధికారుల ప్రశంసలు అందుకున్నారు. అప్పటి ఎస్పీ యగ్గడి భాస్కర్ చేతుల మీదుగా రివార్డు కూడా తీసుకున్నారు. అంతేకాదు కౌన్సిలర్ పోగుల ఉమారాణి భర్త, బీఆర్ఎస్ లీడర్ పోగుల లక్ష్మిరాజంను నడిరోడ్డు మీద అతికిరాతకంగా చంపిన కేసులోను ఎస్సై చిరంజీవి తనదైన మార్క్ చూపించారు. నేరస్థులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించారు. ఇలా ఒకటి కాదు, రెండు కాదు... నేరాల కట్టడికి, శాంతిభద్రతల పరిరక్షణకు, అక్రమార్కుల పాలిట సింహస్వప్నంగా పనిచేస్తారనే పేరు తెచ్చుకున్నారు చిరంజీవి. మొత్తానికి తాను పనిచేసిన చోటల్లా మంచి పేరు తెచ్చుకున్నారనే టాక్ వినిపిస్తోంది. కోరుట్లలో కూడా చిరంజీవి తనదైన ముద్ర చూపించేలా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తారని ఆశిద్దాము.

## నేరాల నియంత్రణే లక్ష్యంగా పోలీసు పనిచెయ్యాలి

**మొదటి పేజీ తరువాయి....** సూచించారు.ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలని సూచన చేశారు.అనతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ గారు మొక్కలు నాటి సంరక్షణ చర్యలు సుకున్నరు.ఈకార్యక్రమంలో డిఎస్పి రాములు ,మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ,ఇబ్రహీంపట్నం ఎస్.ఐ అనిల్, ఎస్.ఐ లు శ్రీకాంత్, రాజు, నవీన్ రాజు నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మహనీయుల జీవితం

# అందరికి ఆదర్శం

**మొదటి పేజీ తరువాయి....**అనంతరం తమళినాడు గవర్నర్ గా పని చేశారన్నారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యకమంలో అదనపు కలెక్టర్ బిఎస్. లత, బిసి సంక్షేమ అధికారి సునీత, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రవి, పిడిడి ఆర్డిఏ రఘువరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**-మున్సిపల్ కమిషనర్ రవీందర్**
**-ఒక మార్పు - అభివృద్ధికి మలుపు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూలై,04 :** 100 రోజుల ప్రణాళికలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ పట్టణంలోని పలు వార్డులో వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల రాకుండా దోమల నివారణ కొరకు మురికి కాల్వల పై స్ప్రే చేయడాన్ని వార్డులలో ఖాళీ ఉన్న కుండీలలో నిల్వ ఉన్న నీరును తొలగించటాన్ని టైర్ పంచర్ల దుకాణాలలో టైర్లలో ఉన్న నీటిని తొలగించడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ దోమల బెడదను నివారించేందుకు ప్రజల సహకారం అత్యవసరం అని తెలిపినారు మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు వార్డులలో తనిఖీలు నిర్వహించిన సందర్భముగా అనేక ఇళ్ల వద్ద పూల కుండీలు పాత టైర్లు కొబ్బరి చిప్పలు నీటి కుండీలు వాటిలో నీరు నిలిచిపోయి దోమల లార్వా వృద్ధికి అనుకూలమైన వాతావరణం నెలకొందని ఆయన గుర్తించారు కూలర్లు కుండీలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి కుండీలలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తీసివేయాలి మీ ఇంటిలో ఉండే టైర్లలో కూలర్లలో నీటి తొట్టెలలో డ్రమ్ములలో పూల కుండీలలో నీరు నిలవకుండా శుభ్రం చేసుకోవాలి. మీ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సంక్రమించే డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, పర్యవేక్షక అధికారులు, వార్డ్ ఆఫీసర్లు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు..
# అవసరం మేరకు అందుబాటులో ఉంచాం

**-ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (04) :** ఇబ్రహీంపట్నం మండలంలో యూరియా కొరత లేదని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అయాన మాట్లాడుతు ఇబ్రహీంపట్నం మండలంలో ఇప్పటివరకు 800మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచగా రైతులు పూర్తిగా కొనుగోలు చేయడం జరిగిందని. ఇది గత సంవత్సరం జూన్ 30 వరకు కొనుగోలు చేసినదాని కంటే 150 టన్నులు అధికంగా జరిందని సోషల్ మీడియా , ఇతర ప్రసార మధ్యమాలలో వస్తున్న వదంతులని రైతులు నమ్మి ప్రస్తుత అవసరానికి కాకుండా సీజన్ కి కావలసిన యూరియా మొత్తాన్ని ఒకేసారి రైతులు కొనుగోలు చేస్తున్నారని అలా చేయటం అవసరం లేదన్నారు. ఇలాంటి నకిలీ వార్తలని నమ్ముకుండా తమకి అవసరమున్న వరకే యూరియా తీసుకోవాలని సుచించారు. రైతులకి సరిపడా యూరియా అందుబాటులో ఉంచడం జరుగుతుందని మరో రెండు రోజుల్లో మండలానికి 160 టన్నులు యూరియా వస్తుందని యూరియా మరింత అవసరం ఉంటే అందుబాటులో ఉంచేందుకు జిల్లా అధికారులతో మాట్లాడి తెపిస్తానని ఏఓ పేర్కొన్నారు.

# అంతర్జాతీయ సహకార ఉత్సవాలు

**-విద్యార్థులకు విద్య ప్రోత్సహ కార్యక్రమం**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (04) :** అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025ను పురస్కరించుకుని సహకార సంస్థల పాత్ర మరియు ప్రాధాన్యత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థుల కోసం విద్య ప్రోత్సహ కార్యక్రమం సహకార శాఖ జగిత్యాల ప్రాథమిక సహకార సంఘం ఇబ్రహీంపట్నం,తిమ్మాపూర్ ,యామాపూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్ గౌడ్, సహకార సంఘం అధ్యక్షులు బద్దం గోపి లు పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు స్టడీ తదితర సామగ్రిని విధ్యర్థులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజన్న కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ సీనియర్ ఇన్స్పెక్టర్ ఎండి నిజాముద్దీన్,ఈ కార్యక్రమంలో సహకారసంఘం సిఇఓ లు మంత్రి సతీష్,కుమార్,పి సంపత్, నేమురి మహేంధర్ సహకార సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుల సమావేశం

**-విద్యా సంబంధిత అంశాలపై అవగాహన**



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూలై, 04 :** శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు కోరుట్ల మండల విద్యా వనరుల కార్యాలయంలో మండల ఎడ్యుకేషన్ కార్యాలయం ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో విద్యా సంబంధిత అనేక అంశాలపై చర్చించబడింది. ముఖ్యంగా యూనిఫార్మ్స్, టెక్స్ట్ బుక్స్, వర్క్ బుక్స్ విషయంలో స్కూల్స్ ప్రతి ఒక్కటి జాగ్రత్తగాఉండాలని, సంబంధిత వివరాలను ఆన్లైన్‌లో సమర్థవంతంగా నమోదు చేయాలని సూచించబడింది. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మరమ్మతుల అవసరమైన భవనాలలో విద్యార్థులను కూర్చోని వ్వకూడదని, పాఠశాల పరిసరాలు,వంటగది, మైదానం తదితర ప్రాంతాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలని, ప్రధానోపాధ్యాయు లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాలలో న్యూట్రిషన్ కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఈ విద్యా సంవత్సరంలో అత్యధిక విద్యార్థుల నమోదు సాధించిన ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోట్ల మండల విద్యాధికారి గంగుల నరేష్, ప్రధానోపాధ్యాయులు బి. ఆనందరావు, ఎన్. భూమయ్య, ఎ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యలయం లో పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదినం సందర్భంగా మండల కేంద్రం లో వేడుకల నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కోసి మిఠాయిలు పంచుకోన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూదిగామ గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, మార్కెట్ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మేడికొండ రమేష్,బండి రాజేష్, మార్కెట్ డైరెక్టర్ తిపిరి అశోక్, బుస రాజేశ్వర్,నల్ల రమేష్,పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి,జంగ విజయ్,ముక్కెర వేణుగోపాల్ యాదవ్, సుగుణకర్ రావు, నల్ల రామరాజు, చల్ల పురుషోత్తం,బంటు నారాయణ,వాల్గాట్ నరేష్, కనక జగన్,రామానుజం, సింగాని మారుతీ, గంగోని దశరథ్, గంగసాగర్, రెడ్డవెన రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణి




**చురకలు విలేకరి విలేకరి ఇబ్రహింపట్నం జులై (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని అమ్మక్కపేట గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో 25 మంది పేద విద్యార్థులకు రాత పుస్తకాలను, ఇతర సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ అధ్యక్షులు సుర్గి శ్రీనివాస్ గౌడ్,చింటూ, రవితేజ ,సాయి ప్రశాంత్,సునీల్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్స్, పెన్సిల్స్ పంపిణీ



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, జూలై,04 :** జువ్వాడి నరసింహారావు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోరుట్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అహ్మద్ అబ్దుల్ ఖయ్యూం, తాజా మాజీ కౌన్సిలర్ అన్వర్, నజిబుద్దీన్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని వివిధ ఉర్దూ పాఠశాలల్లో విద్యార్థులకు వారికి ఉన్న అనుభవాలను తెలియజేశారు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జువ్వాడి నరసింహారావు కోరుట్ల నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉండే నేత అని పేర్కొన్నారు. వారి నాయకత్వంలో ఎన్నో సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. అదేవిధంగా ఉమ్మడి రాష్ట్ర దేవాదాయ శాఖ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు వారసత్వంగా నరసింహారావులో కూడా ప్రజల పట్ల ప్రేమ, అభిమానం,అభివృద్ధి పథంలో నడిపించే నిస్సహాయతలు కనిపిస్తున్నాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయంతో సేవలు అందిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని పేర్కొన్నారు.

# ఘనంగా జువ్వడి నర్సింగరావు జన్మదిన వేడుకలు

**చురకలు ప్రతినిధి కోరుట్ల జూలై,04 :** కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జన్మదిన సందర్భంగా కోరుట్ల లారీ అండ్ వ్యాన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అన్వర్, ముఖ్య సలహాదారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నం అనిల్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జువ్వాడి నర్సింగరావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ



కోరుట్ల పట్టణంలో జువ్వడి నర్సింగరావు ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్నారు. అలాగే లారీ అండ్ వ్యాన్ అభివృద్ధికి, ఇండ్లు లేని నిరుపేద డ్రైవర్లకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేయాలని లారీ అండ్ వ్యాన్ అసోసియేషన్ ద్వారా కోరారు. ఆయన జన్మదినం సందర్భంగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లారీ అండ్ వ్యాన్ అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ అన్వర్, ముఖ్య సలహాదారులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నం అనిల్, బూరుగు లక్ష్మణ్, జాప భూమయ్య, వాజిద్, హైమద్, చాంద్, ఆమీర్, లారీ అండ్ వ్యాన్ ఓనర్స్ , డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళన బహిరంగ హాజరైన నాయకులు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూలై 04 :** హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో నిర్వహించిన జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ.మల్లికార్జున ఖర్గే గారు. విచ్చేసిన సందర్భంగా ఈ సమ్మేళనం లో పాల్గొన్న మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి జూనియర్ కాలేజ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**చురకలు ప్రతినిధి కోరుట్ల జులై 04 :** వెంకటాపూర్ గుట్టపై విద్యార్థి జూనియర్ కాలేజ్ ఇంటర్మీడియట్ 2007-2009 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. అనేక సంవత్సరాల తర్వాత మళ్లీ అందరూ ఒక చోట చేరి ఆనందంగా మునిగిపోయారు. ఈ సందర్భంగా కాలేజ్ లో పనిచేసిన అప్పటి ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా సన్మానం నిర్వహించి,వారి సేవలను గుర్తించారు. అలనాటి చిలిపి చేష్టలను, అనుభూతులను ,మధుర జ్ఞాపకాలను ఒకరినొకరు పంచుకుంటూ హర్షాతిరేకాల మధ్య సమయాన్ని గడిపారు. అప్పటి స్నేహాలు, అపురూపమైన క్షణాలను మరోసారి జ్ఞాపకాలు చేసుకుంటూ, మున్ముందు మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. అప్పటి విద్యార్థుల్లో కొన్ని ప్రాణాలు కోల్పోయిన మిత్రులను ఈ సందర్భంగా స్మరించుకుంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులర్పించారు.

## కుల గణన సర్వే డ్యూటీ సర్టిఫికెట్స్ కోసం అభ్యర్థన



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,జూలై 04 :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ ఆర్థిక కుల గణన సర్వేలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంబంధించిన డ్యూటీ సర్టిఫికెట్లను అందించగలరని, మెట్పల్లి రూరల్ ఇన్చార్జిగా ఉన్నటువంటి మెట్పల్లి ఎంపీడీవో కి రిప్రజెంటేషన్ చేసిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కార్యక్రమంలో మండల అధ్యక్షులు గన్నారపు నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి చిటికేసి మహేష్ కుమార్, జిల్లా కార్యదర్శులు సొప్పరి శ్రీనివాస్, మేకల మనోజ్ గారు, శ్రీరామ్ ప్రవీణ్, మండల భాద్యులు గోనెల ప్రసాద్ గారు,జక్క కార్తీక్ పాల్గొన్నారు.

## తెలంగాణ సబ్-జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025కి కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎంపిక



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 04 :** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించబోయే సబ్-జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025 లో పాల్గొనడానికి కోరుట్ల పబ్లిక్ స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణం. నేమూరి నిత్యశ్రీ - 6వ తరగతి, బ్రాడ్ జంప్ అల్లే హేమ - 6వ తరగతి, 60 మీటర్ల పరుగులో డిస్ట్రిక్ట్ లెవెల్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎన్నికవడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ గుజ్జటి వెంకటేష్ , శంకర, వనిత, అధ్యాపక బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు వారి ప్రతిభకు ప్రోత్సాహం అందించారు. స్కూల్ కరస్పాండెంట్ గుజ్జటి వెంకటేష్ మాట్లాడుతూ పిల్లలు క్రీడల్లో చూపిన ప్రతిభ చూసి మేమందరం గర్విస్తున్నాం. ఇది మా పాఠశాల క్రీడా అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం, పోటీల్లో విజయం సాధించాలని ఆశిస్తూ, పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసింది. విద్యతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు ముందుకు వెళ్లేందుకు కోరుట్ల పబ్లిక్ స్కూల్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుంద అని చెప్పారు.

## ఎంపీడీఓను సన్మానించిన మాజీ నీటి సంఘం అధ్యక్షులు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 4 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తు న్న జక్కుల శ్రీనివాస్ వెల్గటూర్ ఎంపీడీఓగా అదనపు బాధ్యలు స్వీకరించడంతోశుక్రవారంమాజీ నీటి సంఘం అధ్యక్షులు,మండల సీనియర్ నాయకులు తంగళ్లపె ల్లి చక్రపాణి ఎంపీడీఓ శ్రీనివాస్ ను మార్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఇటీ వల వెల్గటూర్ ఎంపీడీఓ గా విధులునిర్వహించినవెంకటేశ్వర రావు పదవీవిరమణ చేయగా ఇంచార్జి ఎంపీడీఓ గా శ్రీనివాస్ కు అదనపు బాధ్యలు అప్పగించారు.

## జువ్వాడి జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన రాజేష్



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (04) :** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు పుట్టినరోజు సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్ యువ నాయకుడు బండి రాజేష్ శుక్రవారం మెట్ పల్లి పట్టణంలోని రజ్ఞ బెడ్ బ్యాంకులో రక్త దానం చేశారు. కాగ బండి రాజేష్ పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడుగుడ శ్రీకాంత్, మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్,ఎస్సీ సెల్ మండల్ అధ్యక్షులు దూదిగం గంగాధర్,ఎఎంసి డైరెక్టర్ తిపిరి అశోక్ కుమార్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ముక్కెర వేణుగోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తునూర్ హైస్కూల్‌కు 5 వేల వస్తువుల వితరణ





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 4 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లయన్స్ క్లబ్ అఫ్ హనుమకొండ లయన్ గండ్ర ప్రవీణ్ కుమార్, రాధిక ఆధ్వర్యంలో శుక్రవారం 5,కంప్యూటర్ టేబుల్స్,5,చైర్లు, 200 నోట్ బుక్స్,200 పెన్నులు, 200 పెన్సిల్స్ తోపాటు ఎరాసర్ లను విద్యార్థులకుఅందజేశారు. స్వగ్రామం లోని పాఠశాల కోసం తమవంతు సహకారం అందిస్తు న్న గండ్ర రాదకిషన్ రావుకుటుం బానికి గ్రామస్థులు దాతలను శాలువాతో సన్మానించి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షు లు గోల్ల తిరుపతి,పాఠశాల ఎచ్ ఎంజె,విమలాదేవి,ఉపాద్యాయ బృందం,గ్రామస్తులుపాల్గొన్నారు.

# వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 4 :** జిల్లాలో వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మా కే నామ్ ( మన తల్లి పేరిట ఒక మొక్క నాటుదాం) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించి విజయవంతం చేయాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో సహకార శాఖ భాగస్వామ్యమై శుక్రవారం అంత ర్జాతీయ సహకార దినోత్సవం సందర్భం గా అన్ని ప్రాథమిక సహకార సంఘాల్లో మొక్కలు నాటడం అభినందనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సిహెచ్. మనోజ్ కుమార్, ఆర్డీవో మధుసూదన్, పలు శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటాపూర్ గ్రామంలో ఇళ్ల పనుల పరిశీలన శుభ్రతపై అవగాహన



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 04 :** కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల పనులను ఎంపీడీఓ ఓదెల రామకృష్ణ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అదే విధంగా డ్రై డే కార్యక్రమం లో భాగంగా ఎంపీడీఓ గ్రామంలోని పలు ఇళ్లను సందర్శించి, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచని వారి పై రూ.500/- జరిమానా విధించాలని పంచాయతీ కార్యదర్శి నరేష్‌కు ఎంపీడీఓ సూచనలు జారీ చేశారు.

## ఎల్బీ స్టేడియంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల జులై 04 :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరైన బహిరంగ సభకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి హాజరయ్యారు రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగిన ఈ బహిరంగ సభలో పాల్గొన్న సందర్భంగా సందర్భంగా జువ్వడి కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి పటిష్టం చేయాలనే ఉద్దేశంతోఈసమావేశం నిర్వహించార ని అన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం లోని వివిధ గ్రామాల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇతర వివిధ హోదాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు



**-జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 4 :** వాహనదారులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డిఎస్పీ రఘుచందర్ సూచనల మేరకు పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ల వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా నంబర్లు పేట్లు లేని, సరిగ్గా లేని 50 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ వాహనాలకు నంబర్ పేట్లు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా బిగించిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, వాహనదారులు నిబంధనలకు తప్పక పాటించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్యకు ఘన నివాళులు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూలై 04 :** పట్టణం లో మెట్ పల్లి కురుమ సంఘం ఆధ్వర్యంలో భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక, మన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమురయ్య గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి,కోట రమేశ్, కోట సాయన్న,కోట నర్సయ్య, కోరే రమేశ్,కోట మిన్నయ్య,కోట చిన్నా నర్సింలు,కోట మహేష్,కోట సురేష్, కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెలు తొలగిస్తే ఊరుకునేదిలేదు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 4 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట లో గుట్టప్రక్కన ప్రభుత్వభూమి లో అనుమతిలేకుండా వేసిన గుడిసెలను తొలగించాలని లేకుంటే జేసీబీ తో తొలగిస్తామ ని రెవెన్యూ, పోలీస్‌అధికారులు శుక్రవారం సంఘటన స్థలానికి వెళ్లి హెచ్చరించ్చడంతో గుడిసె లు వేసిన ప్రజలు అధికారులపై తిరగబడ్డారు. గుడిసెలు తొలగిం చేది లేదని, జేసీబీ తో తొలగిస్తే ఊరుకునేది లేదని వాదనకు దిగారు. ఎల్లంపల్లిప్రాజెక్టుముంపు లో తమకు పునరావాస స్థలం కెటాయించలేదని దీనితో తమకు అన్యాయం జరి గిందని,తమప్రాణాలు అడ్డుపెట్టయినా ఇంటి స్థలాలను కాపాడుకుంటా మని అధికారులతో గొడవకు దిగారు. ప్రాజెక్టు ముంపు గ్రామం కావడంకొంత మందికి మాత్రమే పునరావాస స్థలం కేటాయించ డంతో ఈ వివాదం చోటుచేసు కొంది.

## హత్యాయత్నం కేసులో నిందితులకు జైలుశిక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 4 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో 2019లో నమోదైన హత్యాయత్నం కేసులో ముగ్గురు నిందితులకు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.1500 జరిమానా విధిస్తూ శుక్రవారం అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడడంలో కృషి చేసిన పిపి మల్లికార్జున్, దర్యాప్తు అధికారులు ఎస్ఐ బి.జీవన్, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ సాగర, సిఎంఎస్ కానిస్టేబుళ్లు త్రివేణ్, కిరణ్ కుమార్ ను జిల్లా ఎస్పీ అశోకుమార్ అభినందించారు.

## పిఎసిఎస్‌లో అంతర్జాతీయ సహకార దినోత్సవం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 4 :** అంతర్జాతీయ సహకార దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల జిల్లా సహకార సంఘ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం వెల్గటూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం ఏక్ పేడ్ మాకే నామ్, విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా వెల్గటూర్ సహకార సంఘ కార్యాలయం ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటారు. అనంతరం ఎండపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సహకార సంఘాల పనితీరు , ప్రాధాన్యత, ప్రయోజనాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి యేటా జులై మొదటి శనివారం అంతర్జాతీయ సహకార దినోత్స వాన్ని జరుపుకొంటారు. ఈ కార్య క్రమంలో వెల్గటూర్ ఎంపీడీవో జక్కుల శ్రీనివాస్,పి ఏ సి ఎస్ చైర్మన్ గోలి రత్నాకర్,వన్నెల నరసింహారెడ్డి,అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగసంకీర్త్ సంఘ డైరెక్టర్లు, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు,విద్యార్థులు, రైతులు, వెల్గటూర్ సంఘ సెక్రెటరీ ఎస్ పూర్ణచందర్, సిబ్బంది అనిల్,సంతోష్ లు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 4 :** తెలంగాణ ఎస్సీ, ఎస్టీ (621/14) జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం పట్టణంలోని వికెబి ఫంక్షన్ హాల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్, ప్రధాన కార్యదర్శి కుమారస్వామిలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ప్రవీణ్,కార్యదర్శి బాలు నాయక్, గౌరవ అధ్యక్షునిగా టి.గంగారాం,ఉపాధ్యక్షులుగా కాయితి రమేష్,సంధ్య, మహిళ బాధ్యులుగా రమ,డివిజన్ అధ్యక్షులుగా భాస్కర్,ఉపాధ్యక్షు లుగా శ్రీకాంత్, కార్యదర్శి తాళ్ల తిరుపతిలను ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు. ఈ ఎన్నికల్లో ఏడిఈ జహవర్‌నాయక్, ఏఈలు సుందర్,నవీన్,ఎన్.రాంజీ నాయక్,సబ్ ఇంజనీర్లు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం రోశయ్యకు ఘన నివాళ్లు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 4 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, గవర్నర్ గా సేవలందించిన కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని వాసవి గార్డెన్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, కార్యదర్శి ఎల్మీ రవికుమార్, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, వాసవి దేవాలయం అధ్యక్షుడు చాడ సురేష్, విద్యా కమిటి అధ్యశులు పడిగల శ్రీనివాస్, సంస్కృత కమిటీ అధ్యక్షులు చింత లవ కుమార్, వాసవి క్లబ్ గ్రేటర్ మెట్ పల్లి అధ్యక్షులు కొండూరి రాజేష్, పి ఆర్ ఓ పడిగెల శివకుమార్, చిట్టిమిల్లి శ్రీనివాస్, రాగళ్ళ సాయిరాం, కటకం నరేష్, నరేంద్రుల రవికుమార్ పాల్గొన్నారు.

## మెట్ పల్లి సివిల్ హాస్పిటల్ లో జోడి నర్సింగ్ రావు పుట్టినరోజు వేడుకలు



**చురకలు ప్రతినిధి మెట్ పల్లి , జూలై 04 :** మెట్ పల్లి సివిల్ హాస్పిటల్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు పుట్టినరోజు పురస్కరించుకొని సి డి సి మాజీ చైర్మన్ వెల్మల సుగుణాకర్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జువ్వడి నర్సింగ్ రావు పుట్టినరోజును ఘనంగా జరిపారు. అనంతరం హాస్పిటల్ లో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సి డి సి మాజీ చైర్మన్ వెల్మల సుగుణాకర్ రావు రైసోద్దీన్. మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు ఆదుర్తి హరిత. అజీమ్, వంశీధర్ నర్సింగారావు తదితరులు పాల్గొన్నారు.

## నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్‌ని ఘనంగా సన్మానం



**చురకలు ప్రతినిధి మెట్ పల్లి , జూలై 04 :** వినాయక్ నగర్ సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల ఐ టి ఓ ఇండియన్ టాలెంటెడ్ ఒలంపియాడ్ 2024-25 సంవత్సరానికి బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు ముంబాయి వారిచే వి బి మహర్షి స్వీకరించిన సందర్భంగా వినాయక నగర్ సొసైటీ అధ్యక్ష కార్యవర్గం సభ్యులు నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ వి బి మహర్షి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు తోట ప్రవీణ్ ఉపాధ్యక్షులు సాంబారి శ్రీనివాస్. క్యాషియర్ గిరి. తోట ప్రసాద్ భోగ మురళి మారుతి పద్రి శంకర్ కోరే రమేష్ గంగారెడ్డి నారాయణ శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు

## గుడిసెలు తొలగిస్తే ఊరుకునేదిలేదు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 4 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట లో గుట్టప్రక్కన ప్రభుత్వభూమి లో అనుమతిలేకుండా వేసిన గుడిసెలను తొలగించాలని లేకుంటే జేసీబీ తో తొలగిస్తామ ని రెవెన్యూ, పోలీస్అధికారులు శుక్రవారం సంఘటన స్థలానికి వెళ్లి హెచ్చరించ్చడంతో గుడిసె లు వేసిన ప్రజలు అధికారులపై తిరగబడ్డారు. గుడిసెలు తొలగిం చేది లేదని, జేసీబీ తో తొలగిస్తే ఊరుకునేది లేదని వాదనకు దిగారు.ఎల్లంపల్లిప్రాజెక్టుముంపు లో తమకు పునరావాస స్థలం కెటాయించలేదని దీనితో తమకు అన్యాయం జరిగిందని, తమప్రాణాలు అడ్డుపెట్టయినా ఇంటి స్థలాలను కాపాడుకుంటా మని అధికారులతో గొడవకు దిగారు. ప్రాజెక్టు ముంపు గ్రామం కావడం కొంతమందికి మాత్రమే పునరావాస స్థలం కేటాయించ డంతో ఈ వివాదం చోటుచేసు కొంది.

## హత్యాయత్నం కేసులో నిందితులకు జైలు

చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 4: జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో 2019లో నమోదైన హత్యాయత్నం కేసులో ముగ్గురు నిందితులకు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.1500 జరిమానా విధిస్తూ శుక్రవారం అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడడంలో కృషి చేసిన పిపి మల్లికార్జున్, దర్యాప్తు అధికారులు ఎస్ఐ బి.జీవన్, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ సాగర, సిఎంఎస్ కానిస్టేబుళ్లు త్రివేణ్, కిరణ్ కుమార్ ను జిల్లా ఎస్పీ అశోకుమార్ అభినందించారు.

# దొడ్డి కొమురయ్యకు ఘన నివాళులు



చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 4: మెట్ పల్లి కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య 79 వర్ధంతి సందర్భంగా పట్టణంలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్, తులా ఉమా రాజేందర్, కురుమ సంఘ పట్టణ అధ్యక్షులు కోట రమేష్, కురుమ సంఘం సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లా డుతూ దొడ్డి కొమరయ్య తెలంగాణ పోరాట వీరుడని, ఆయన జీవిత చరిత్ర పాఠ్య పుస్తకంలో చేర్పించాలని, పిల్లలకు ఆయన తెలంగాణ పోరాట ఆయన జీవిత చరిత్ర తెలుస్తుందన్నారు. ట్యాంక్ బండ్ పైన ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన న్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘ గౌరవ అధ్యక్షులు కోట రమేష్ ,సంఘ అధ్యక్షులు కోట నడిపి సాయన్న, కోరేగంగాధర్, కోట మహేష్, కోట సురేష్, మల్లేష్, కోరే రమేష్, నాయకులు జెట్టి లింగం, ఎర్రోళ్ల హనుమాన్లు, ఇల్లెందుల శ్రీనివాస్, మగ్గిడి వెంకట నంసయ్య, యమ రాజయ్య, ఖుతుబుద్దీన్, కోట శ్రీనివాస్, కోరే రమేష్ , కోట చిన్న నర్సింలు, కోట శివయ్య కోట కుమార్, గడ్డం చిన్న మల్లేష్, ఎల్లయ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకుంటే చర్యలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 4 :** వాహనదారులు నిబంధ నలు పాటించకుంటే చర్య లు తప్పవని జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డిఎస్పీ రఘుచందర్ సూచనల మేరకు పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ల వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా నంబర్లు పేట్లు లేని, సరిగ్గా లేని 50 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ వాహనాలకు నంబర్ పేట్లు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా బిగించిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, వాహనదారులు నిబంధనలకు తప్పక పాటించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎం రోశయ్యకు ఘన నివాళ్లు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 4:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, గవర్నర్ గా సేవలందించిన కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని వాసవి గార్డెన్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, కార్యదర్శి ఎల్మీ రవికుమార్, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, వాసవి దేవాలయం అధ్యక్షుడు చాడ సురేష్, విద్యా కమిటి అధ్యశులు పడిగల శ్రీనివాస్, సంస్కృత కమిటీ అధ్యక్షులు చింత లవ కుమార్, వాసవి క్లబ్ గ్రేటర్ మెట్ పల్లి అధ్యక్షులు కొండూరి రాజేష్, పి ఆర్ ఓ పడిగెల శివకుమార్, చిట్టిమిల్లి శ్రీనివాస్, రాగళ్ళ సాయిరాం, కటకం నరేష్, నరేంద్రుల రవికుమార్ పాల్గొన్నారు.

## వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 4 :** జిల్లాలో వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మా కే నామ్ ( మన తల్లి పేరిట ఒక మొక్క నాటుదాం) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించి విజయవంతం చేయాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో సహకార శాఖ భాగస్వామ్యమై శుక్రవారం అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా అన్ని ప్రాథమిక సహకార సంఘాల్లో మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సిహెచ్. మనోజ్ కుమార్, ఆర్డీవో మధుసూదన్, పలు శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 4:** తెలంగాణ ఎస్సీ, ఎస్టీ (621/14) జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం పట్టణంలోని వికెబి ఫంక్షన్ హాల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్, ప్రధాన కార్యదర్శి కుమారస్వామిలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ప్రవీణ్, కార్యదర్శి బాలు నాయక్, గౌరవ అధ్యక్షునిగా టి.గంగారాం, ఉపాధ్యక్షులుగా కాయితి రమేష్, సంధ్య, మహిళ బాధ్యులుగా రమ, డివిజన్ అధ్యక్షులుగా భాస్కర్, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, కార్యదర్శి తాళ్ల తిరుపతిలను ఎన్నుకున్నారు. ఎన్ని కైన నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు. ఈ ఎన్నికల్లో ఏడి ఈ జహవర్ నాయక్, ఏఈలు సుందర్, నవీన్, ఎన్. రాంజీ నాయక్, సబ్ ఇంజనీర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ సమర భేరికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**చురకలు విలేకరి, రాయికల్, జులై 4:** క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు శుక్రవారం హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,క్రియాశీల కార్యకర్తలతో తలపెట్టిన భారీ బహిరంగ సమర భేరికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో తరలిన రాయికల్ పట్టణ,మండల కాంగ్రెస్ శ్రేణులు.బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు పార్టీ నిర్మాణంపై దిశ నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. గ్రామ,మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,క్రియాశీల కార్యకర్తలు హైదరాబాద్ తరలి వెళ్తున్న బస్సులను రాయికల్ లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,అల్లిపూర్ గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డి జెండా ఊపి కార్యకర్తల బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్, అత్తినేని గంగారెడ్డి, కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,దాసరి గంగాధర్, వాసం దిలీప్,షాకీర్, శ్రీకాంత్,రవి,కోడిపెల్లి ఆంజనేయులు, కడకుంట్ల నరేష్,అశోక్,మండ రమేష్, రాకేష్ నాయక్,తలారి రాజేష్,భూమా గౌడ్,సింగని రమేష్,కొత్తపెల్లి గోపాల్, బత్తిని నాగరాజు,శివ, రాంకీ, సంతోష్, రాజేష్,రాజారెడ్డి,పల్లికొండ రమేష్, కాటిపెల్లి రాంరెడ్డి,కట్ల నర్సయ్య,సుధాకర్, ఏంబారి వెంకటేష్ గౌడ్, రాజశేఖర్, పరాచ శంకర్,ప్రసాద్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు ఇన్చార్జీలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సహకార సంఘ దినోత్సవం



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూలై 4:** మల్లాపూర్ అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార సంఘ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంస్థల పాత్ర, ప్రాధాన్యతపై విద్యార్థుల కోసం విద్య ప్రోత్సహక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో శశికుమార్, ఎంఈవో దామోదర్, జిల్లా అడిట్ ఆఫీసర్ సత్యనారాయణలు పాల్గొని పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రోత్సాహకాలను అందించారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆయా సహకార సంఘాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ కార్యదర్శులు భూమేష్, రమేష్, రాజేశ్వర్ రెడ్డి, రవితేజ, సహకార సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయున్ని అభినందించిన కలెక్టర్



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 4:** సారంగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న అనంతుల రవీందర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఫిజికల్ పర్ఫామెన్స్ ఆఫ్ ఎలైట్ కోకో ప్లేయర్స్ ఇన్ తెలంగాణ పై పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. ఈ సందర్భంగా రవీందర్ ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లుబోయిని పెల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే డ్యూటీ సర్టిఫికెట్లు అందించాలి



**చురకలు విలేకరి, రాయికల్, జులై4:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లను అందించాలని తపస్ మండల అధ్యక్షులు కొండూరి రజనీకాంత్ అన్నారు. శుక్రవారం రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాయికల్ శాఖ ఆధ్వర్యంలో మండల పంచాయతి అధికారి సుష్మా, సూపరింటెండెంట్ యస్.ప్రవీణ్ లకు వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు చెరుకు మహేశ్వర శర్మ,వేముల మధు,పి.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**చురకలు విలేకరి, మల్లాపూర్, జులై 4:** అక్రమ ఇసుక రవాణా చేసిన నిల్వ చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ రమేష్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని చిట్టాపూర్ గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్ లను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసుకోవాలి



**చురకలు విలేకరి, కోరుట్ల రూరల్, జులై 4:** కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల పనులను ఎంపీడీఓ ఓదెల రామకృష్ణ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. డ్రై డే కార్యక్రమం లో భాగంగా ఎంపీడీఓ గ్రామంలోని పలు ఇళ్లను సందర్శించి, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలన్నారు.పరిసరాలను శుభ్రంగా ఉంచని వారి పై రూ. 500 జరిమానా విధించాలని పంచాయతీ కార్యదర్శి నరేష్‌కు ఎంపీడీఓ సూచించారు.

## రోశయ్య ప్రజాజీవితం ఆదర్శనీయం

### -జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల జులై 4:** రోశయ్య ప్రజాజీవితం ఆదర్శనీయమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కె.రోశయ్య జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి ఎస్పీ అశోక్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా, ఆర్థిక మంత్రిగా వ్యవహరించారని, ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు ఆర్థిక మంత్రి హెూదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని తెలిపారు. ఆయన ప్రజాసేవా నిబద్ధత, పరిపాలనలో సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ సిబ్బంది ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్,వేణు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కోరుట్ల ఎస్ఐ



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 4:** కోరుట్ల ఎస్ఐగా శుక్రవారం చిరంజీవి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలే జిల్లాలో జరిగిన ఎస్ఐల బదిలీల్లో కోరుట్ల ఎస్ఐగా నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ప్రజలకు ఏమైనా సమస్యలుంటే నేరుగా పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని, వాహనదారులు నిబంధనలను తప్పక పాటించాలన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ చిరంజీవికి పోలీస్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 4:** మండలంలోని ఆరెపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు శుక్రవారం నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఇండ్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభాల మల్లేష్ గ్రామ కార్యదర్శి జి. మహేష్, కారోబార్ రాజన్న, నాయకులు జిల్లపెల్లి రవి, నెతుల రవీందర్, నేతుల గంగరాజం, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన కోరుట్ల ఎస్ఐ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 4 :** కోరుట్ల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన చిరంజీవి శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ కు ఎస్ఈ చిరంజీవి పూల మొక్కను అందజేశారు.

# ఈపాస్ ద్వారా ఎరువుల విక్రయాలు

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జులై 4:** ఈ-పాస్ యంత్రం ద్వారానే ఎరువుల అమ్మకాలు జరపాలని వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ ఫర్టిలైజర్ షాప్ డీలర్లను ఆదేశించారు. శుక్రవారం మెట్ పల్లి మండలంలో వానాకాలం సీజను దృష్ట్యా అన్ని ఫర్టిలైజర్ షాప్ డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు వ్యవసాయ సంచాలకులు డి.రమేష్ మాట్లాడుతూ రైతులకు అధిక ధరలకు ఎరువులు అమ్మరాదని ఏంఆర్పి ధరలకు అమ్మాలని ఎరువుల విక్రయాల



అనంతరం రైతుకు తప్పనిసరిగా రసీదు ఇచ్చి రికార్డులో ఉండేలా ఈ-పాస్ యంత్రం ద్వారానే ఎరువులు కొనుగోలు జరపాలని డీలర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాది ,కారి ఏ.దీపిక, డీలర్ల పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో పలువురి చేరిక

**చురకలు విలేకరి, మల్లాపూర్ జులై 4:** కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ భర్త బద్దం నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీ మెందు గంగారెడ్డి, ఎగరపు లింబాద్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని జువ్వాడి నర్సింగరావు నివాసంలో కలిసి పార్టీ కండువాను కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన అందిస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని వారు అన్నారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, గడ్డం మహిపాల్, నల్ల రాజన్న, పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో పుస్తకాల పంపిణీ



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జులై 4:** మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల, జగసాగర్, కొనరావుపేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం సుమారు 96మంది పేద విద్యార్థులకు రాత పుస్తకాలను,ఇతర సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు సుర్గి శ్రీనివాస్ గౌడ్,శోభన్ రెడ్డి,భగత్,గడ్డం రవి రెడ్డి,మాడరపు సతీష్ రెడ్డి,చింటూ,రవితేజ,సాయి ప్రశాంత్,సునీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సామాన్యులకు అందుబాటులో సహకార సేవలు



**చురకలు విలేకరి, రాయికల్, జులై 4:** సామాన్యులకు, రైతులకు అందుబాటులో సహకార సేవలు అందుతున్నాయని పిఎసిఎస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయి కుమార్ గౌడ్ అన్నారు. ధన్యవాదాలు శుక్రవారం అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ను పురస్కరించుకొని రాయికల్ పట్టణంలోని బాలికల పాఠశాలలో దేశ అభివృద్ధి లో సహకార సంస్థల పాత్ర, ప్రాధాన్యత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. దేశంలో ఉన్న వివిధ సహకార సంఘాల ఏర్పాటు,నిర్వాహణ, ప్రాదాన్యం గురించి బ్యాంకు సేవల గురించి వివరించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ అల్లిపూర్ సింగిల్ విండో సీఈవోలు ఎలిగేటి రవికుమార్, ఉపేందర్, ఉపాధ్యాయులు పొన్నం రమేష్,సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రహదారికి తాత్కాలిక మరమ్మతులు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 4:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం పెద్ద వాగు బ్రిడ్జి సమీపంలో మేఘా కంపనీ,స్టోన్ క్రషర్ ల భారీ వాహనాల రాక పోకలతో రాష్ట్ర రహదారి పూర్తి గా చెడిపోయి పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వాహన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడడంతో ఇటీవల చురకలు దినపత్రికలో "ఇది రాష్ట్ర రహదారి పరిస్థితి" శీర్షిక తో ప్రచురితమైన వార్త కు స్పందించిన అధికారులు,మేఘా కంపనీ యాజమాన్యంశుక్రవారం రోడ్డుపై గుంతలు పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టింది. ఏళ్ళ తరబడి ఇదే తంతు జరగ డంతో తాత్కాలికమరమ్మతులు కాకుండా శాశ్వతంగా గుంతలు పడకుండా రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు, ప్రజ లు కోరుతున్నారు.

# విద్యుత్ అంతరాయాల పట్ల అప్రమత్తంగా లేకపోతే చర్యలే

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 4 :** ప్రస్తుత వర్షాకాలంలో బ్రేక్ డౌన్, విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సకాలంలో స్పందించి పునరుద్ధరించక పోతే కఠినమైన చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీ ఎల్ ఎస్ఈ సుదర్శనం అన్నారు. మెట్ పల్లి లో నిర్వహించిన డివిజన్ స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నిరంతరాయ విద్యుత్ సరఫరా, కొత్త కనెక్షన్లు పౌర సేవా పత్రం అనుసరించి వేగంగా విడుదల చేయడం అంశాలని, తదనుగుణంగా పురాతన విద్యుత్ లైన్లు, సబ్ స్టేషన్ లలో లోపాలు సరిదిద్ది, నెట్వర్క్ ను ఆధునీకరించా లని, శాశ్వత ప్రాతిపదికన విద్యుత్ వ్యవస్థ ను బలోపేతం చేయాలని, నాణ్యమైన విద్యుత్ వినియోగదారులకు అందించడానికి కృషి చేయాలని సూచించారు. కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల ను మార్చే ప్రక్రియలో సిబ్బంది విధిగా ఉండాలని, రైతులను ఆ పనులకు పురమాయించి ప్రమాదాలు కోరి తెచ్చుకోవద్దన్నారు. గత నెలరోజుల్లో మెట్ పల్లి డివిజన్ లో సంభవించిన విద్యుత్ ప్రమాదాలు పునరావృతం కాకూడదని, అందుకు సిబ్బంది అన్ని ముందస్తు రక్షణ చర్యలు గైకొనాలని ఆదేశించారు. ప్రతీ రోజు ఉదయం 8 గంటల్లోగా ఏఇలు తమ కార్య క్షేత్రంలో మొత్తం సిబ్బందిని ఒకేచోట సమావేశపరిచి రక్షణ సామగ్రి వాడకంపై అవగాహన కల్పించి విలువైన తమప్రాణాలు, ప్రజలు, పశువుల ప్రాణాల రక్షణకు ప్రతిజ్ఞ చేయాలని జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డీఈ మధుసూదన్, డిఈ టెక్నికల్ గంగారం, ఏడీఇలు మనోహర్, రఘుపతి, ఏఇలు రవి, ప్రదీప్, శివకుమార్, అజయ్ తదితరులు, ఏఏఓ భూమయ్య, సబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.



## గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్టు



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 4 :** గంజాయి సరఫరా చేస్తున్న మహమ్మద్ రషీద్ అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల టౌన్ ఇన్స్ పెక్టర్ పెరుక కరుణాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఏపీ 28 టీ 7850 వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 1.5 కిలోల గంజాయి లభ్యమైందని, ఆటో నడిపిస్తున్న మహమ్మద్ రషీద్ అలియాస్ అక్తర్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుని వద్ద నుండి 1.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, ఆటోను సీజ్ చేశామన్నారు. నిందితుడు రషీద్ ను రిమాండ్ కు తరలించినట్లు వివరించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి
### -నలుగురు అరెస్ట్

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 04 :** శుక్రవారం సాయంత్రం సంగెం రోడ్డులోని వ్యవసాయ భూమి వద్ద పేకాట ఆడుతుండగా, సిసిఎస్ పోలీస్ జగిత్యాల్ కోరుట్ల పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 7,210 నగదు రెండు సెల్‌ఫోన్లను పోలీసులు సీజ్ చేశారు. ఈ ఘటనపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు అని ఎస్ ఐ చిరంజీవి తెలిపారు.

## యువతకు ఆదర్శం స్వామి వివేకానంద



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 4.** స్వామి వివేకానంద 123వ వర్ధంతిని పురస్కరించుకొని మంథని పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహ ఫౌండర్ అండ్ చైర్మన్ బెజ్జంకి డిగంబర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ని యువకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భారత దేశ గొప్పతనాన్ని సంస్కృతిని ప్రపంచ వ్యాప్తం చేసింది స్వామి వివేకానంద అని ఆయన పేర్కొన్నారు. చికాగోలో జరిగిన ప్రపంచ మత మహాసభల్లో హిందూ మత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని ఆయన తెలిపారు. స్వామి వివేకానంద మాటలు నేటి యువతకు గొప్ప మార్గదర్శకంగా ఉంటాయని ఆయనను ప్రతి ఒక్కరు కూడా ఆదర్శంగా తీసుకోవాలని, మంథని పట్టణంలో నేను ఈ విగ్రహం నెలకొల్పడాన్ని నా అదృష్టంగా భావిస్తున్నానని దీనికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మంథని అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ , సీనియర్ సిటిజన్ తాటి బుచ్చయ్య గౌడ్ ,సిపిఎం నాయకులు బా వు రవి తోపాటు తదితరులు పాల్గొన్నారు.